# నియోజకవర్గానికి రూ. రెండేసి కోట్లు

## ప్రత్యేక అభివృద్ధి నిధుల విడుదల

**ఈనాడు, హైదరాబాద్:** తెలంగాణలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల కోసం నిర్దేశించిన ప్రత్యేక అభివృద్ధి నిధి (ఎస్‌డీఎఫ్) కింద ప్రతి నియోజకవర్గానికీ రూ. రెండేసి కోట్లను మంజూరు చేస్తూ ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. 2016-17 ఆర్థిక సంవత్సరం కింద ఈ నిధులను వెచ్చించాలని సూచించింది. నిధుల వినియోగానికి అవసరమైన సిఫార్సులు చేసే బాధ్యతలను ఆయా జిల్లాల్లోని మంత్రులకు అప్పగించింది. గత శాసనసభ సమావేశాల సందర్భంగా సీఎం కేసీఆర్ ప్రత్యేక అభివృద్ధి నిధి గురించి ప్రకటించారు. విపత్తులు, ఇతర అత్యవసర సమయాల్లో ప్రజల అవసరాల కోసం వెచ్చించేందుకు వీలుగా ఈ నిధిని ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు. దీనికి అనుగుణంగా తాజా ఉత్తర్వులు జారీ అయ్యాయి. నిధుల వినియోగ బాధ్యతలు ప్రభుత్వం కలెక్టర్లకు అప్పగించింది. మంత్రుల ప్రతిపాదనలకు ప్రణాళిక శాఖ ద్వారా నిధులు మంజూరు చేయాలని సూచించింది. ఎస్సీ,ఎస్టీ ఉప ప్రణాళికల చట్టానికి అనుగుణంగా రూ. రెండేసి కోట్లలో దళిత ఉప ప్రణాళికకు రూ. 30.90 లక్షలు, గిరిజన ఉప ప్రణాళికకు రూ. 18.16 లక్షలను వెచ్చించాలని నిర్దేశించింది.

**ఎస్‌డీఎఫ్‌పై జిల్లాల్లో పనుల సిఫార్సు అధికారాలు గల మంత్రులు వీరే:** ★ ఆదిలాబాద్: జోగురామన్న ★ కరీంనగర్: ఈటల రాజేందర్ ★ వరంగల్: కడియం శ్రీహరి ★ మహబూబ్‌నగర్: జూపల్లి కృష్ణారావు ★ హైదరాబాద్: నాయిని నర్సింహారెడ్డి ★ రంగారెడ్డి: పి.మహేందర్‌రెడ్డి ★ మెదక్: టి.హరీశ్‌రావు ★ నిజామాబాద్: పోచారం శ్రీనివాస్‌రెడ్డి ★ నల్గొండ: జగదీష్‌రెడ్డి ★ ఖమ్మం: తుమ్మల నాగేశ్వరరావు.

# 27 నుంచి దేహదారుఢ్య పరీక్షలు

**ఈనాడు, హైదరాబాద్:** ఎస్సై ప్రాథమిక పరీక్షలలో ఉత్తీర్ణులైన వారికి ఈనెల 27 నుంచి జులై 5వతేదీ వరకూ ధ్రువపత్రాల పరిశీలన, దేహదారుఢ్య పరీక్షలు నిర్వహిస్తామని తెలంగాణ రాష్ట్రస్థాయి పోలీసు నియామక మండలి ఛైర్మన్ పూర్ణచంద్రరావు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. అభ్యర్థుల ఆధార్‌కార్డు, పరీక్ష సమయంలో సేకరించిన వేలిముద్రలను బట్టి వారి అభ్యర్థిత్వాన్ని నిర్ధరిస్తామన్నారు. కులధ్రువీకరణ, స్థానికత పత్రాలనూ పరిశీలిస్తామన్నారు. అభ్యర్థులు తమ అసలైన ధ్రువపత్రాల నకళ్లతో దీనికి హాజరు కావాలన్నారు. జూన్ 27 నుంచి సివిల్, సాయుధ, టి.ఎస్.ఎస్.పి., ఎస్.పి.ఎఫ్, స్టేషన్ ఫైర్ అధికారి పోస్టులకు 13 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహిస్తామన్నారు. దీనికి 88,875 మంది అభ్యర్థులు హాజరవుతారని తెలిపారు. జులై 4న పోలీసు రవాణా సంస్థలో ఎస్సై అభ్యర్థులకు, 5న కమ్యూనికేషన్స్ విభాగంలో ఎస్సై పోస్టులకు పరీక్షలు నిర్వహిస్తారని ఆయనన్నారు. రోజుకు 1200 మందికి పరీక్షలు నిర్వహిస్తారన్నారు. దీనికి సంబంధించి సమాచారలేఖలను ఈనెల 18న మధ్యాహ్నం 2 గంటల నుంచి www.tslprb.in వెబ్‌సైట్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చని, రిజిస్ట్రేషన్ నెంబర్, పది లేదా తత్సమాన పరీక్ష హాల్‌టికెట్ నెంబర్ ఎంటర్ చేసి ఎవరికివారు సమాచార లేఖలను పొందవచ్చన్నారు. డౌన్‌లోడ్ చేసుకోవడంలో సమస్యలు తలెత్తితే www.support@tslprb.in వెబ్‌సైట్ ద్వారా కాని 040-23150362, 040-23150462 నెంబరు ద్వారా సంప్రదించవచ్చన్నారు. ★ ప్రాథమిక పరీక్షలో ఉత్తీర్ణులైన కానిస్టేబుల్ అభ్యర్థులకు జులై 9 నుంచి ధ్రువపత్రాల పరిశీలన, దేహదారుఢ్య పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు.

# 'ఉపాధ్యాయ' పోటీకి 1.30 లక్షల అభ్యర్థులు!

**ఈనాడు, హైదరాబాద్:** తెలంగాణలో ఈ విద్యా సంవత్సరం ఉపాధ్యాయ పోస్టుల భర్తీ ప్రారంభిస్తే పోటీపడేవారు దాదాపు 1.30లక్షల మంది ఉంటారని అంచనా. ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్) ఫలితాలు శుక్రవారం విడుదల కాగా 1,11,357 మంది ఉత్తీర్ణులయ్యారు. టెట్ మార్కులకు డీఎస్సీలో 20శాతం వెయిటేజీ ఉండటంతో గతంలో ఆ పరీక్షలో ఉత్తీర్ణులైన వారిలో 80శాతం మంది మళ్లీ తాజాగా దాన్ని రాసి ఉంటారని అంచనా. గతంలో అర్హత సాధించి ఇప్పుడు రాయనివారు కనీసం 20వేల మంది ఉండొచ్చని భావిస్తున్నారు. ఆ ప్రకారం మొత్తం చివరకు డీఎస్సీకి పోటీపడేవారు సుమారు 1.30లక్షల మంది ఉంటారని లెక్క తేలుతోంది. గత డిసెంబరులో 15,628 ఉపాధ్యాయ పోస్టులకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. నియామకం ఆలస్యమయ్యే కొద్దీ పోస్టుల సంఖ్య ఉద్యోగ విరమణలతో మరింత పెరిగే అవకాశం ఉంది.

# నియోజకవర్గానికి రూ. రెండేసి కోట్లు

## ప్రత్యేక అభివృద్ధి నిధుల విడుదల

**ఈనాడు, హైదరాబాద్:** తెలంగాణలో సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాల కోసం నిర్దేశించిన ప్రత్యేక అభివృద్ధి నిధి (ఎస్‌డీఎఫ్) కింద ప్రతి నియోజకవర్గానికీ రూ. రెండేసి కోట్లను మంజూరు చేస్తూ ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది. 2016-17 ఆర్థిక సంవత్సరం కింద ఈ నిధులను వెచ్చించాలని సూచించింది. నిధుల వినియోగానికి అవసరమైన సిఫార్సులు చేసే బాధ్యతలను ఆయా జిల్లాల్లోని మంత్రులకు అప్పగించింది. గత శాసనసభ సమావేశాల సందర్భంగా సీఎం కేసీఆర్ ప్రత్యేక అభివృద్ధి నిధి గురించి ప్రకటించారు. విపత్తులు, ఇతర అత్యవసర సమయాల్లో ప్రజల అవసరాల కోసం వెచ్చించేందుకు వీలుగా ఈ నిధిని ప్రవేశపెడుతున్నట్లు తెలిపారు. దీనికి అనుగుణంగా తాజా ఉత్తర్వులు జారీ అయ్యాయి. నిధుల వినియోగ బాధ్యతలు ప్రభుత్వం కలెక్టర్లకు అప్పగించింది. మంత్రుల ప్రతిపాదనలకు ప్రణాళిక శాఖ ద్వారా నిధులు మంజూరు చేయాలని సూచించింది. ఎస్సీ,ఎస్టీ ఉప ప్రణాళికల చట్టానికి అనుగుణంగా రూ. రెండేసి కోట్లలో దళిత ఉప ప్రణాళికకు రూ. 30.90 లక్షలు, గిరిజన ఉప ప్రణాళికకు రూ. 18.16 లక్షలను వెచ్చించాలని నిర్దేశించింది.

**ఎస్‌డీఎఫ్‌పై జిల్లాల్లో పనుల సిఫార్సు అధికారాలు గల మంత్రులు వీరే:** ★ ఆదిలాబాద్: జోగురామన్న ★ కరీంనగర్: ఈటల రాజేందర్ ★ వరంగల్: కడియం శ్రీహరి ★ మహబూబ్‌నగర్: జూపల్లి కృష్ణారావు ★ హైదరాబాద్: నాయిని నర్సింహారెడ్డి ★ రంగారెడ్డి: పి.మహేందర్‌రెడ్డి ★ మెదక్: టి.హరీశ్‌రావు ★ నిజామాబాద్: పోచారం శ్రీనివాస్‌రెడ్డి ★ నల్గొండ: జగదీష్‌రెడ్డి ★ ఖమ్మం: తుమ్మల నాగేశ్వరరావు.

# 27 నుంచి దేహదారుఢ్య పరీక్షలు

**ఈనాడు, హైదరాబాద్:** ఎస్సై ప్రాథమిక పరీక్షలలో ఉత్తీర్ణులైన వారికి ఈనెల 27 నుంచి జులై 5వతేదీ వరకూ ధ్రువపత్రాల పరిశీలన, దేహదారుఢ్య పరీక్షలు నిర్వహిస్తామని తెలంగాణ రాష్ట్రస్థాయి పోలీసు నియామక మండలి ఛైర్మన్ పూర్ణచంద్రరావు శుక్రవారం ఓ ప్రకటనలో తెలిపారు. అభ్యర్థుల ఆధార్‌కార్డు, పరీక్ష సమయంలో సేకరించిన వేలిముద్రలను బట్టి వారి అభ్యర్థిత్వాన్ని నిర్ధరిస్తామన్నారు. కులధ్రువీకరణ, స్థానికత పత్రాలనూ పరిశీలిస్తామన్నారు. అభ్యర్థులు తమ అసలైన ధ్రువపత్రాల నకళ్లతో దీనికి హాజరు కావాలన్నారు. జూన్ 27 నుంచి సివిల్, సాయుధ, టి.ఎస్.ఎస్.పి , ఎస్.పి.ఎఫ్, స్టేషన్ ఫైర్ అధికారి పోస్టులకు 13 కేంద్రాల్లో పరీక్షలు నిర్వహిస్తామన్నారు. దీనికి 88,875 మంది అభ్యర్థులు హాజరవుతారని తెలిపారు. జులై 4న పోలీసు రవాణా సంస్థలో ఎస్సై అభ్యర్థులకు, 5న కమ్యూనికేషన్స్ విభాగంలో ఎస్సై పోస్టులకు పరీక్షలు నిర్వహిస్తారని ఆయనన్నారు. రోజుకు 1200 మందికి పరీక్షలు నిర్వహిస్తారన్నారు. దీనికి సంబంధించి సమాచారలేఖలను ఈనెల 18న మధ్యాహ్నం 2 గంటల నుంచి www.tslprb.in వెబ్‌సైట్ ద్వారా డౌన్‌లోడ్ చేసుకోవచ్చని, రిజిస్ట్రేషన్ నెంబర్, పది లేదా తత్సమాన పరీక్ష హాల్‌టికెట్ నెంబర్ ఎంటర్ చేసి ఎవరికివారు సమాచార లేఖలను పొందవచ్చన్నారు. డౌన్‌లోడ్ చేసుకోవడంలో సమస్యలు తలెత్తితే www.support@tslprb.in వెబ్‌సైట్ ద్వారా కాని 040-23150362, 040-23150462 నెంబరు ద్వారా సంప్రదించవచ్చన్నారు. ★ ప్రాథమిక పరీక్షలో ఉత్తీర్ణులైన కానిస్టేబుల్ అభ్యర్థులకు జులై 9 నుంచి ధ్రువపత్రాల పరిశీలన, దేహదారుఢ్య పరీక్షలు నిర్వహిస్తారని తెలిపారు.

# 'ఉపాధ్యాయ' పోటీకి 1.30 లక్షల అభ్యర్థులు!

**ఈనాడు, హైదరాబాద్:** తెలంగాణలో ఈ విద్యా సంవత్సరం ఉపాధ్యాయ పోస్టుల భర్తీ ప్రారంభిస్తే పోటీపడేవారు దాదాపు 1.30లక్షల మంది ఉంటారని అంచనా. ఉపాధ్యాయ అర్హత పరీక్ష(టెట్) ఫలితాలు శుక్రవారం విడుదల కాగా 1,11,357 మంది ఉత్తీర్ణులయ్యారు. టెట్ మార్కులకు డీఎస్సీలో 20శాతం వెయిటేజీ ఉండటంతో గతంలో ఆ పరీక్షలో ఉత్తీర్ణులైన వారిలో 80శాతం మంది మళ్లీ తాజాగా దాన్ని రాసి ఉంటారని అంచనా. గతంలో అర్హత సాధించి ఇప్పుడు రాయనివారు కనీసం 20వేల మంది ఉండొచ్చని భావిస్తున్నారు. ఆ ప్రకారం మొత్తం చివరకు డీఎస్సీకి పోటీపడేవారు సుమారు 1.30లక్షల మంది ఉంటారని లెక్క తేలుతోంది. గత డిసెంబరులో 15,628 ఉపాధ్యాయ పోస్టులకు మంత్రివర్గం ఆమోదం తెలిపింది. నియామకం ఆలస్యమయ్యే కొద్దీ పోస్టుల సంఖ్య ఉద్యోగ విరమణలతో మరింత పెరిగే అవకాశం ఉంది.